


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. బీసీలంటే పల్లకీలు మోసే బోయీలు కాదని నిరూపించాలి. బీసీలంటే బ్యాక్‌బోన్ సొసైటీ అని నిరూపించాలి. పదవులు, అధికారం కోసం మేం పోరాడటం లేదు. భావితరాల భవిష్యత్తు కోసమే నేను, పవన్ పోరాడుతున్నాం. బీసీల దశ, దిశ మార్చడం కోసమే బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. బీసీలు లేకుంటే సమాజం ముందుకెళ్లదు.. నాగరికతకు వారే మూలం. చెరువులు, రేవుఘాట్‌లపై మళ్లీ హక్కు కల్పిస్తాం.

- నారా చంద్రబాబునాయుడు


భూకబ్జా రెడ్డిగా మారిన చెవిరెడ్డి: అచ్చెన్నాయుడు **2**

పూర్తికాని వెలిగొండ ప్రాజెక్ట్‌కు ప్రారంభోత్సవమా - ఎమ్మెల్యే ఏలూరి **8**

నీళ్లులేని ప్రాజెక్ట్‌కు ఉత్తుత్తి ప్రారంభోత్సవం - ఎమ్మెల్సీ భూమిరెడ్డి **10**




## చంద్రబాబుతో పవన్ భేటీ

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. బుధవారం ఉదయం జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. ఆయనకు చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ గంటన్నర పాటు చర్చలు జరిపారు. రెండో ఉమ్మడి జాబితాలో అభ్యర్థుల ఎంపికపై ఇరువురు అధినేతలు కీలక చర్చలు జరిపారు. రాష్ట్రంలో జనసేనకు ఇచ్చిన సీట్లు, రెండు పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చలు జరిపారు.
మూడవ ఉమ్మడి సభ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కూడా సమాలోచనలు జరిగాయి. ఉమ్మడి మేనిఫెస్టో అంశంపైనా ఇద్దరు నేతలు లోతైన చర్చలు జరిపారు.

# దళిత మంత్రికి దారుణ అవమానం

- మంత్రి ఆదిమూలం సురేష్‌ని కించపర్చిన జగన్
- వేదిక నుంచి దింపేసిన వైనం..
- ఆ కుర్చీల్లో సొంత సామాజికవర్గ నేతలు
- సభ ఆసాంతం నిలువుకాళ్ల దండన
- అవమానభారంతో ఆదిమూలపు
- వైసీపీ అభ్యర్థి తాటిపర్తికీ అవమానం
- భగ్గుమంటున్న దళిత సంఘాలు
- జగన్ క్షమాపణకు మాణిక్యరావు డిమాండ్
- మంత్రి రాజీనామా చేయాలని సూచన

- వివరాలు 3 పేజీలో..






## నేటి నుంచి లోకేష్ మలివిడత శంఖారావం

హిందూపురం నుంచి శ్రీకారం

కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయడమే లక్ష్యం

5

### 53 కౌంట్‌డౌన్ కామెంట్రీ



వైసీపీ సర్కారు సభలో సాక్షాత్తూ సీఎం జగన్ -దళిత మంత్రి ఆదిమూలపు సురేష్‌ని, వైసీపీ దళిత సమన్వయకర్తనీ తీవ్ర అవమానానికి గురి చేసిన సంఘటన సంచలనమవుతుంది. ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో ఈ సంఘటన చోటుచేసుకుంది.

పెదవులపై దళిత ప్రేమ
గుండె గొంతు దిగలేదుగ!
అహంభావి జలగన్నవి
మాటలన్ని దగ దగా!

దళితుడంటె చెప్పు కాదు
దళితుడంటె డప్పు కాదు..
దళితుడంటె పెను ఉప్పెన
దళితుడంటె జన కేతన!!

ఎస్సీలు.. ఎస్టీలూ
బ్యాకు బోను బీసీలు..
ఓటు వరకు దేవుళ్లా
దాటినంక దెయ్యాలా!?

జ.మో.రేల జమానపై
'అవమానం' రగులుతోంది
దళిత జాతి యావత్తూ..
పొతరేయ కదులుతోంది!!

-మహాదేవ

## బాబు చేతుల్లోనే భద్రంగా రాష్ట్రం



- కూల్చే పాలన కావాలా.. నిర్మించే పాలన కావాలా?
- వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు
- ప్రజల ఆస్తులను జగన్ అమ్మేస్తున్నాడు
- మీ ఓటు మాత్రమే మిమ్మల్ని రక్షిస్తుంది
- మహిళలకు భువనేశ్వరి పిలుపు

- వివరాలు 4 పేజీలో..

## పార్టీకి కార్యకర్తలే ప్రాణం.. 4

## బీసీ డిక్లరేషన్‌తో వైసీపీలో వణుకు

- అందుకే కట్టగట్టుకుని మంత్రులు, నేతల విమర్శలు
- నిజంగా బీసీల మేలుకోరితే జగన్ కూడా స్వాగతించాలి
- వైసీపీ బీసీ నాయకులు, మంత్రులకు డిక్లరేషన్‌పై మాట్లాడే అర్హత లేదు
- జనసేన-టీడీపీ బీసీ డిక్లరేషన్‌లోని ప్రతి అంశం అద్భుతమే
- గ్రామగ్రామానికి తీసుకెళ్లి, ప్రతి బీసీకి వాస్తవాలు తెలియచేస్తాం
- కొల్లు రవీంద్ర స్పష్టీకరణ



- వివరాలు 7 పేజీలో..

## బొత్సనిండా భూకబ్జాలే!

- ఉత్తరాంధ్రనే కబ్జా చేసిన ఘనాపాటీలు
- కుటుంబం ఆధీనంలో 2వేల ఎకరాలు
- 'సమష్టి అవినీతి' బొత్స ప్రత్యేకత ?
- కూడళ్ల నుంచి కోడిగుడ్ల వరకూ బిజినెస్సులు
- బార్లూ, థియేటర్లూ.. అంతా వ్యాపారమే
- నాన్న పేరిట ట్రస్ట్‌తోనూ అవినీతి..
- మద్యం, మైనింగ్‌లో టాప్ మాఫియా
- ఐదేళ్లలో ఆస్తులు డబుల్ చేసిన రికార్డు

9



చైతన్యరథం





మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరులు, మద్దతుదారులు బుధవారం ఉండవల్లి నివాసంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆలూరు నియోజకర్గానికి చెందిన దాదాపు 100 మంది ముఖ్యనాయకులు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి చంద్రబాబునాయుడు పార్టీలోకి ఆహ్వానించారు.

# టీడీపీలో చేరిన పలువురు ఆర్యవైశ్య నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నివాసంలో బుధవారం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో విజయవాడ నగరానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ అధినేత చంద్రబాబు పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు,దుర్గగుడి మాజీ సభ్యులు దర్శి వాసు, విజయవాడ అర్బన్ ఆర్యవైశ్య నాయకులు కందుకూరి గోపి, లక్ష్మయ్య, సుబ్బారావు తదితరులకు టీడీపీలో చేరినవారిలో ఉన్నారు. దుగాపద్ద ఏపీకి తిరిగిపూర్వవైభవం రావాలంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆర్యవైశ్య నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్, అయోధ్య నగర్ కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, విజయవాడ మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ తుమ్మలపెంట శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు జూలూరి నాగేశ్వరరావు, పి. శ్రీనివాస్, జే సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఇళ్లు కూల్చివేత

## చెవిరెడ్డి స్వగ్రామంలో ఉద్రిక్తత



తిరుపతి: చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్వగ్రామం తిరుపతి జిల్లా తుమ్మలగుంటలో బుధవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. తుమ్మలగుంటలోని హాథీరాంజీ మఠం భూముల్లో ఉన్న పేదల ఇళ్లను తొలగించేందుకు తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో జేసీబీలతో భారీ సంఖ్యలో రెవెన్యూ అధికారులు, పోలీసులు మోహరించారు. అనంతరం ఇళ్లను తొలగించే పనులు మొదలు పెట్టారు. ఈ క్రమంలో స్థానికులువారిని అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. తెదేపానేత పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి గ్రామస్థులకు మద్దతుగా వెళ్లారు. ఆందోళనకు దిగిన ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు..ఇంట్లోనే నిర్బంధించారు. పులివర్తి నానిని కూడా గృహ నిర్బంధం చేశారు. ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న మహిళకు గాయాలుకాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించారు. మఠం భూముల స్వాధీనానికి చెవిరెడ్డి యత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ స్థలాలు కొనుగోలు చేశామని.. అధికారులు వచ్చి వాటిని తొలగించడం తగదన్నారు. ఎమ్మెల్యే బంధువులు భవన నిర్మాణాలు చేపడుతుంటే ఎవరూ అడ్డుచెప్పడం లేదని.. పేదల షెడ్లను మాత్రం తొలగిస్తున్నారని మండిపడ్డారు. 22 ఎకరాలను చెవిరెడ్డి తనఅధీనంలో ఉంచుకున్నారని.. మఠం అధికారులు వాటిని వెంటనే స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు.

# సమస్యాత్మక బూత్‌ల వద్ద పటిష్ట బందోబస్తు

## - ఏర్పాటు చేయాలంటూ సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి (చైతన్యరథం): శాంతి భద్రతల పరంగా అత్యంత సున్నితమైన, సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ)కి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఈఓకు అచ్చెన్నాయుడు బుధవారం ఒక లేఖ రాశారు. ఇలాంటి సున్నితమైన పోలింగ్‌బూత్‌లను రాష్ట్రవ్యాప్తంగా 3,005 వరకు టీడీపీ గుర్తించిందన్నారు. ఈ ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్‌బూత్‌ల బయట, లోపల వీడియో చిత్రీకరణకు వీలుగా కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు మైక్రో అబ్జర్వర్‌లను నియమించాలి. అదే విధంగా శాంతిభద్రతలకు బాధ్యత వహించే పోలీసు అధికారుల ఫోన్ నంబర్‌లను నియోజకవర్గ నాయకులకు తెలియజేయాలని అచ్చెన్నాయుడు కోరారు.

### ఎమ్మెల్సీ దువ్వాడపై చర్యలు తీసుకోవాలి

శ్రీకాకుళం జిల్లాలో ఎన్నికల్లో నేరపూరిత వ్యూహం అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలంటూ సీఈఓకు అచ్చెన్నాయుడు మరో లేఖ రాశారు. 2021-22 స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి, అక్రమ కేసుల పెట్టి అరెస్టు చేయించాడు. ఇప్పుడు కూడా అదే నేర వ్యూహాన్ని పునరావృతం చేస్తానని బహిరంగంగా ప్రకటిస్తున్నాడు. దువ్వాడ శ్రీనివాస్‌పై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు.

### వాలంటీర్ల ప్రమేయాన్ని అడ్డుకోవాలి

రాజకీయ ప్రచారంలో వార్డు, గ్రామ సచివాలయ వాలంటీర్ల ప్రమేయం ఉండకుండా చర్యలు తీసుకోవాలని సీఈఓకు అచ్చెన్నాయుడు మరో లేఖ రాశారు. ఎన్నికల కార్యకలాపాల్లో వాలంటీర్లు పాల్గొనకుండా చూసుకోవాలని అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం తరుపున వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రచరం చేయాలని ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించారు.

వాలంటీర్లు తన సైన్యం అంటూ ముఖ్యమంత్రి అభివర్ణించారు. పోస్టల్ బ్యాలెట్లను ఎంచుకునే సీనియర్ సిటిజన్లకు దరఖాస్తులను సులభతరం చేయమని వాలంటీర్లకు చెప్పిన మంత్రి ధర్మాన ప్రసాదరావుపై కూడా అచ్చెన్నా యుడు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారా లకు సహకరించాలని కోరుతూ గత 15 రోజులుగా వాలంటీర్లకు వైకాపా నాయకులు డబ్బు, బహుమతులు ఇస్తున్నారు. వాలంటీర్లకు ప్రభుత్వ ఖజానా నుండి జీతాలు ఇస్తున్నందున, రాజకీయ ప్రచారం చేయడం అనైతికం. ఈ విషయాన్ని అత్య వసర అంశంగా పరిగణలోనికి తీసుకొని రాజకీయప్రచారంలో వాలంటీర్ల ప్రమేయాన్ని నిషేధించాలని అచ్చెన్నాయుడు కోరారు.

- హాథీరాంజీ మఠం స్థలంలో 30 ఎకరాలు ఆక్రమించారు
- టీడీపీ నేతల్ని గృహ నిర్బంధం చేసి అర్ధరాత్రి జేసీబీలతో పేదల ఇళ్లు కూల్చుతారా?
- జగన్‌రెడ్డి ఆదర్శంగా వైసీపీ నేతల స్వైరవిహారం
- మండిపడ్డ అచ్చెన్నాయుడు

# భూకబ్జా రెడ్డిగా మారిన చెవిరెడ్డి

అమరావతి(చైతన్యరథం): అవినీతి, అక్రమార్జన, భూకబ్జాల్లో సీఎం జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న వైసీపీ నేతలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఐదేళ్ల పాటు ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో సంపాదించింది చాలక చివరికి పేదల భూములు కూడా లాక్కుంటున్నారు. తిరుపతి తుమ్మలగుంటలో హాథీరాంజీ మఠం స్థలంలోని పేదల ఇళ్లు కూల్చివేయడం దుర్మార్గం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

టీడీపీ నేతల్ని గృహ నిర్బంధం చేసి అర్ధరాత్రి వెళ్లి జేసీబీలతో పేదల ఇళ్లు కూల్చుతారా? ఎమ్మెల్యే చెవిరెడ్డి భూకబ్జా రెడ్డిగా మారిపోయారు. హాథీరాంజీ మఠం స్థలంలో 30 ఎకరాలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆక్రమించారు. 2.50 ఎకరాల్లో తన భార్య పేరుతో గెస్ట్ హౌస్ కట్టుకున్నారు. తన స్థలం పక్కన ఉన్న పేదల స్థలాలు ఆక్రమించుకునేందుకే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఈ దారుణానికి ఒడిగట్టారు.

పేదల ఇళ్లు కూల్చిన అధికారులకు ఆ పక్కనే ఉన్న ఎమ్మెల్యే బంధువుల ఇళ్లు కనపడలేదా? వారి ఇళ్లను ఎందుకు కూల్చలేదు? కూల్చిన ఇళ్లు తిరిగి నిర్మించి ఆ స్థలాలు పేదలకే ఇవ్వాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# దళిత మంత్రికి దారుణ అవమానం







- మంత్రి ఆదిమూలం సురేష్‌ని కించపర్చిన జగన్
- వేదిక నుంచి దింపేసిన వైనం..
- ఆ కుర్చీల్లో సొంత సామాజికవర్గ నేతలు
- సభ ఆసాంతం నిలువుకాళ్ల దండన
- అవమానభారంతో ఆదిమూలపు
- వైసీపీ అభ్యర్థి తాటిపర్తికీ అవమానం
- భగ్గుమంటున్న దళిత సంఘాలు
- జగన్ క్షమాపణకు మాణిక్యరావు డిమాండ్
- మంత్రి రాజీనామా చేయాలని సూచన




ప్రకాశం, అమరావతి(చైతన్యరథం): వైసీపీ సర్కారు సభలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్-దళిత మంత్రిని, దళిత వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థినీ తీవ్రఅవమానానికి గురి చేసిన సంఘటన సంచలనమవుతుంది. బుధవారం వెలుగొండ ప్రాజెక్టు వద్ద సీఎం జగన్ సభ నిర్వహించారు. సభా వేదికపైనున్న మంత్రి ఆదిమూలపు సురేష్, ఎర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను సాక్షాత్తూ జగన్ కిందకు పంపించారు. సీట్లలో కూర్చున్న వారిని లేపిమరీ కిందకు పంపించి.. సభ పూర్తయ్యే వరకూ వేదిక కింద నిలబెట్టిన తీరుపై దుమారం లేస్తోంది. పైగా వారి సీట్లలో తన సామాజికవర్గానికి చెందిన రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మని కూర్చోబెట్టుకున్నారు. దీంతో జగన్ ప్రసంగం సాగినంత సేపు మంత్రి సురేష్, చంద్రశేఖర్ నిలబడే ఉన్నారు. కార్యక్రమం జరుగుతున్నది మంత్రి ఆదిమూలపు సురేష్ సొంత నియోజకవర్గంలో అయినప్పటికీ సభా వేదికపై ఆయనకు చోటు లభించకపోవడం గమనార్హం. దీంతో సీఎం జగన్ తీరుపై దళితవర్గాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఓటేయడానికి మాత్రమే జగన్‌కు ఎస్సీలు పనికొస్తారు. ఈ పెత్తందారు పక్కన కూర్చుంటే మాత్రం కుదరదు. ఇదేమీ తొలిసారి కాదు. తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి సహా ఆ సామాజికవర్గ నేతలంతా కూర్చుని, దళితుడైన డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామిని నిలబెట్టి అవమానించడం నుండి, అమలాపురంలో దళితమంత్రి విశ్వరూప్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టటం వరకు ఇలాంటివి ఎన్నో. ఇక దారుణాల విషయాలకు వస్తే వైజాగ్ డాక్టర్ సుధాకర్ నుండి డ్రైవర్ సుబ్రమణ్యం నుండి అటు చిత్తూరులో దళిత జడ్జీ వరకు, శిరోముండనాల నుండి సగం గెడ్డంతో పంపేయడం వరకు రాతియుగంలోకే పయనం. కుల అహంకారి జగన్ రెడ్డి లాంటి వారి రూపంలో, మళ్లీమళ్లీ జడలు విప్పుతూనే వుంటుంది కుల వివక్ష.

### దళితజాతికే అవమానం..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో దళిత మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అవమానించడం ద్వారా జగన్‌రెడ్డి దళితజాతినే అవమానించాడని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ఓట్లతో ముఖ్యమంత్రినయ్యానన్న కనీస విజ్ఞత జగన్‌కు లేకపోవడం దారుణమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తన సామాజిక వర్గీయులైన వైవీ సుబ్బారెడ్డికి, బూచేపల్లి వెంకాయమ్మకు కుర్చీలు ఇచ్చేందుకు సురేష్‌తోపాటు, యర్రగొండపాలెం వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ని కూడా సభావేదికపై నుండి జగన్ వెళ్లగొట్టడం దళితజాతి మొత్తానికి జరిగిన అవమానమన్నారు. సభ పూర్తయ్యే వరకూ సురేష్‌ను నిలువు కాళ్లపై నిలబెట్టడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. దళితుల్ని చంద్రబాబు అమితంగా గౌరవిస్తున్నా జగన్‌రెడ్డి తన సాక్షి మీడియాలో లేనిపోని విషప్రచారం చేసి, దళితుల్ని టీడీపీకి దూరంచేయడానికి ప్రయత్నించాడని దుయ్యబట్టారు. కానీ నేడు మంత్రి ఆదిమూలపు సురేష్‌పట్ల వ్యవహరించిన తీరుకి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతాడని మాణిక్యరావు ప్రశ్నించారు.

### అణువణువునా అహంకారమే..

జగన్‌రెడ్డి తక్షణమే తప్పు ఒప్పుకొని ఆదిమూలపు సురేశ్‌కు క్షమాపణ చెప్పాలని, లేదంటే మంత్రయినా తనకు జరిగిన అవమానంపై నిరసన తెలిపి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి హయాంలో దళితులపై జరిగిన దాడులు, హత్యలు, అత్యాచారాలు దాదాపు 500కు పైగా ఉన్నాయి. వీటిపై ముఖ్యమంత్రి ఏనాడూ స్పందించిన పాపాన పోలేదు. అణువణువునా ఆయనలో నిండిఉన్న అహంకారం, దళితజాతిపై ఆయనకున్న ద్వేషమే అందుకు కారణమని మాణిక్యరావు వ్యాఖ్యానించారు. దళితులపై జరిగిన దారుణాలపై దళితమంత్రులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించినందుకు నేడు వారే జగన్‌రెడ్డి చేతిలో అవమానాలకు గురవుతున్నారు. డాక్టర్ సుధాకర్ ఉదంతం నుంచి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ప్రజల సాక్షిగా అవమానించడం, మంత్రి విశ్వరూప్‌ను మోకాళ్లపై నిలబెట్టిన ఘటనలపై సాటి దళిత మంత్రులు నాగార్జున, సురేష్‌లాంటి వారు గతంలోనే స్పందించి ఉంటే, నేడు జగన్‌రెడ్డి అహంకార పోకడ వారిదాకా వచ్చేదికాదన్నారు. డాక్టర్ అనితారాణి, డాక్టర్ అచ్చెన్నలపై దాడులు జరిగినప్పుడు వైసీపీలోని దళితనాయకులు ఎక్కడికిపోయారు? కాకులకు ఉన్నపాటి ఐక్యత కూడా దళితమంత్రుల్లో లేకపోవడం విచారకరం. సురేష్‌కు జరిగిన అవమానంపై ప్రతిపక్ష నాయకుడినైనా నాకే కోపంగా ఉంది. అలాంటిది సురేష్ ఏమాత్రం చలనం లేకుండా బొమ్మలా ఊరుకోవడం ఆశ్చర్యంగా ఉంది. చంద్రబాబు పర్యటనను నిరసిస్తూ చొక్కాలు విప్పి రోడ్లపైకి వచ్చి గంతులేసిన సురేష్, నేడు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఎందుకు నిరసన వ్యక్తం చేయడు? తన నియోజకవర్గంలో జరిగిన సభలో తనకు ఎందుకు చోటివ్వలేదని జగన్‌రెడ్డిని నిలదీస్తే, సురేష్‌కు మేం కూడా మద్దతు ప్రకటిస్తామని మాణిక్యరావు వెల్లడించారు.

### అంబేద్కర్‌ను గౌరవించరు సరే..

దళితులు, దళిత మేధావులు, ఆఖరికి అంబేద్కర్ వంటి మహనీయులంటే జగన్ రెడ్డికి ఎలాగూ గౌరవమర్యాదలు లేవు. కనీసం తనకింద పాలేరుల్లా పని చేస్తున్న దళితమంత్రుల్ని కూడా గౌరవించకపోతే ఎలా? జగన్ రెడ్డి ఇదేవిధంగా వ్యవహరిస్తే దళితజాతి ఏం చేయాలో అదిచేస్తుంది. జగన్ రెడ్డి..అతని నేరముఠాను తరిమికొట్టడానికి ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, నాగార్జునలకు సిగ్గుంటే తక్షణమే జగన్ రెడ్డి క్షమాపణ చెప్పేలా ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ పదవులకు రాజీనామా చేసి, తమకు ఆత్మగౌరవం, ఆత్మాభిమానం ఉన్నాయని, తాము నిజమైన దళితులని నిరూపించుకోవాలని మాణిక్యరావు హితవు పలికారు.

## ఇదేం పద్ధతి: జగన్ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, రాష్ట్రం నిధులు జమ చేయకుండా చేసినట్లు చెప్పడంపై మండిపడింది. కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కోసం జమచేయాల్సిన రూ.75 కోట్లు సొమ్ము ఎక్కడని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. గన్నవరంలో నూతన కోర్టు భవన నిర్మాణాన్ని చేపట్టాలని, పాత భవనానికి మరమ్మత్తులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని గన్నవరానికి చెందిన దేవిరెడ్డి రాజశేఖరరెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. విచారణ సమయంలో ప్రభుత్వం తీరును తీవ్రంగా తప్పుపట్టింది. రూ. 30 కోట్లు నిధులు జమ చేయకుండా చేసినట్లు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే స్పందించిన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సుమన్.. హైకోర్టు బిల్లులు అప్‌లోడ్ చేస్తే సొమ్ము వెంటనే జమ అవుతుందని వివరిం చారు. అయితే, గత విచారణ సందర్భంగా సొమ్మును జమ చేసినట్లు ప్రభుత్వం చెప్పింది. ఆ విషయాన్ని ప్రస్తావించిన ధర్మాసనం.. ప్రభుత్వం తీరును తప్పుపట్టింది.

ఇదిలాఉంటే.. కేంద్ర ప్రభుత్వం రూ. 45 కోట్ల నిధులు ఇచ్చిందని.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది జూపూడి యజ్ఞదత్ హైకోర్టుకు తెలియజేశారు. రూ. 45 కోట్లు మరో గంటలో ఖాతాలో జమ అవుతాయని ఏజీ తెలిపారు. 15 రోజుల్లో రాష్ట్ర వాటా రూ. 30 కోట్లు జమ అవుతాయని వివరణ ఇచ్చారు. అయితే, దీనిపైనా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా జమ చేసేందుకు సమయం కోరడం ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. వారం రోజుల్లోగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన రూ. 45 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన రూ. 30 కోట్లు మొత్తం రూ. 74 కోట్లు తమ అధీనంలో ఉండేలా సింగిల్ నోడల్ ఏజెన్సీ అకౌంట్‌కు జమ చేయాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ప్రత్తిపాటి శరత్‌కు ఊరట

### కస్టడీ పిటిషన్ కొట్టివేత



విజయవాడ: జీఎస్టీ కేసులో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌కు కోర్టులో ఊరట లభించింది. శరత్‌ను 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్‌ను విజయవాడ కోర్టు డిస్మిస్ చేసింది. శరత్ బెయిల్ పిటిషన్‌పై గురువారం కౌంటర్ దాఖలు చేయాలంటూ పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు. విజయవాడ నగరంలోని మాచవరం పోలీస్ స్టేషన్‌లో శరత్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఏపీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. నిధులు మళ్లించి పన్ను ఎగవేశారనే ఆరోపణలపై శరత్‌తో పాటు మొత్తం ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

చైతన్యరథం

# బాబు చేతుల్లోనే భద్రంగా రాష్ట్రం

- కూల్చే పాలన కావాలా.. నిర్మించే పాలన కావాలా?
- వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు
- ప్రజల ఆస్తులను జగన్ అమ్మేస్తున్నాడు
- మీ ఓటు మాత్రమే మిమ్మల్ని రక్షిస్తుంది
- మహిళలకు భువనేశ్వరి పిలుపు



అనంతపురం(చైతన్యరథం): రాష్ట్రాన్ని కూల్చే ప్రభుత్వం కావాలా.. అభివృద్ధి బాటలో నవనిర్మాణం సాగించే పాలన కావాలో ప్రజలే తేల్చుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు చేతుల్లో ఈ రాష్ట్రం భద్రంగా ఉంటుందన్నారు. నిజం గెలవాలి పర్యటన సందర్భంగా అనంతపురంజిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం వచ్చిన భువనేశ్వరికి నియోజకవర్గ మహిళలు పెద్దఎత్తున సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా భువనేశ్వరి మహిళలతో మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మంచినీళ్లు అడిగితే ట్రాక్టర్‌తో గుద్దిచంపడం, కళ్లు పీకేయడంవంటి దుర్మార్గపు చర్యలకు వైసీపీ రౌడీ మూకలు దిగుతున్నారు. మనంప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాక్షసులపాలనలో ఉన్నామా? లేక బ్రిటీషువారి చేతిలో బానిసల్లా ఉన్నామా అనేది ప్రజలు ఆలోచించాలి. మనకు స్వాతంత్ర్యం,రాజ్యాంగబద్ధమైన హక్కులు ఉన్నాయా.. లేవా? ప్రజలు వీటి గురించి ఆలోచించాల్సిన సమయం వచ్చిందని భువనేశ్వరి అన్నారు.

### భయం గుప్పిట్లో మహిళలు

చంద్రబాబు పాలనలో ధైర్యంగా బతికిన మహిళలు నేడు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. వైసీపీ నాయకులు మహిళలు అని కూడా చూడకుండా రాడ్లతో దాడులు చేసి, కొట్టి చంపేస్తున్నారు. నాయకుడు ఎలా ఉన్నాడో కింద ఉన్న వైసీపీ కార్యకర్తలు కూడా అలాగే ఉన్నారు. చంద్రబాబు పాలనలో 8ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగితే నిందితుడిని ప్రభుత్వం ఎంత కఠినంగా శిక్షిస్తుందోననే భయంతో అతడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.మహిళలకు ఏదైనా జరిగితే చంద్రబాబు ఆ స్థాయిలో స్పందించి చర్యలు తీసుకునేవారు. అమరావతి రైతులు 1600 రోజులుగా రాజధాని కోసం పోరాటం చేస్తున్నారు. అమరావతి మహిళలపై వైసీపీ ప్రభుత్వం అత్యంతకర్కశంగా వ్యవహరించింది. గర్భిణి కడుపుపై పోలీసులు తన్నడంతో బిడ్డని కూడా కోల్పోయారు. రాత్రిపూట కూడా స్టేషన్లలో నిర్బంధించినా మహిళలు ఎక్కడా తగ్గకుండా తమ పోరాటాలను కొనసాగించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో శాంతియుత ర్యాలీలు, నిరసనలు చేసిన మహిళలపైనా వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది.. అక్రమకేసులు పెట్టింది. రాత్రిపూట కూడా మహిళలను స్టేషన్లలో ఉంచి ఇబ్బందులు పెట్టారని భువనేశ్వరి దుయ్యబట్టారు.

### కార్యకర్తల కోసం ఎంతదూరమైనా..

తెలుగుదేశం కార్యకర్తలను గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చిత్రహింసలు పెడుతూనే ఉంది. అక్రమ కేసులు పెడుతూనే ఉంది. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలను నడిరోడ్డుపై గొంతుకోసి చంపేసిన దుర్మార్గపు ప్రభుత్వం జగన్ మోహన్‌రెడ్డిది. ప్రాణాలు కోల్పోయినాసరే పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలు పసుపు జెండాను కిందికి దించకుండా పైకి ఎగరేస్తూనే ఉన్నారు. అది తెలుగు దేశంపార్టీ గొప్పతనం. ఇబ్బందులు పడిన కార్యకర్తలు, అక్రమ కేసులతో ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు... మీతో మేమున్నాం... మీకు అండగా నిలబడతాం.. మీకు మీ నాయకుడు చంద్రబాబు అన్నివేళలా అందుబాటులో ఉన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమకేసులు పెట్టి చంద్రబాబును 53రోజులు జైల్లో నిర్బంధించింది. ప్రజలకు చంద్రబాబును దూరం చేయాలని చూశారు. కానీ చంద్రబాబు జైల్లో ఉండి కూడా ప్రజల గురించే ఆలోచించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలని, పార్టీ అండగా ఉందనే విషయాన్ని చెప్పి ఓదార్చాలని నన్ను పంపారు. నిజం గెలవాలి కార్యక్రమం చేయాలంటే ప్రారంభంలో నేను భయపడ్డాను..కానీ నాకు రోజు పెరిగిన కొద్దీ ధైర్యం పెరిగిపోతోంది. దానికి కారణం కార్యకర్తలు నన్ను అడుగడుగునా ఓ తల్లిని బిడ్డలు ఎలా కాపాడుకుంటారో అలా నన్ను కాపాడుకుంటున్నారు. మీకోసం ఎంత దూరమైనా రావడానికి నేను జెదిరే పరిస్థితే లేదని భువనేశ్వరి స్పష్టం చేశారు.

### రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు తపన

రాష్ట్రం విడిపోయిన సమయంలో దీన్ని పునర్నిర్మించడానికి చంద్రబాబు నిద్రలేని రాత్రులు గడిపారు. కష్టపడి కంపెనీలు,పెట్టుబడులను ఏపీకి తీసుకొచ్చారు. 33వేల ఎకరాల్లో అమరావతిని నిర్మించేందుకు అనేక పనులు చేపట్టారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక 3 రాజధానులు అంటూ కనీసం ఒక్క రాజధాని కూడా లేకుండా చేశాడు. ఇది రాష్ట్ర ప్రజలకు సిగ్గుచేటు విషయం. చంద్రబాబు తెచ్చిన కంపెనీలన్నీ జగన్ వేధింపులు, కమీషన్ల కోసం ఒత్తిళ్లు తట్టుకోలేక పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఏపీలో నేడు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు మిగిలిపోయారు. ఏపీకి రావాలంటే కంపెనీలు, పెట్టుబడిదారులు భయపడుతున్నారు.జగన్ ఇష్టమొచ్చినట్లు అప్పులు చేస్తున్నాడు..ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్తులను తాకట్టు పెడుతున్నాడు. చివరకు రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టాడు. తెచ్చిన అప్పులన్నీ ఏం చేస్తున్నారు? ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయో ఎవరికీ తెలియదు. ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం దిగిపోకపోతే ఏపీ ప్రజలంతా రానున్న రోజుల్లో పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోవాల్సిన పరిస్థితులు వస్తాయని మర్చిపోవద్దు. మహిళలు భద్రంగా ఉండాలంటే, ఆర్థికంగా బలోపేతం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని భువనేశ్వరి అన్నారు.

### రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ఒకప్పుడు అభివృద్ధిలో నంబర్ 1 స్థానంలో ఉన్న ఏపీని జగన్ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, శాండ్ మాఫియా, మహిళలపై దాడులు, అత్యాచారాలు, రైతుల ఆత్మహత్యల్లో నంబర్‌వన్ స్థానానికి తీసుకొచ్చింది. ఏపీ భవిష్యత్తు చంద్రబాబు చేతిలో పెడితే రాష్ట్రమంతా బాగుంటుంది. జగన్‌కు మరో అవకాశం ఇస్తే రాష్ట్ర పరిస్థితిని ఊహించలేం...పక్కనున్న రాష్ట్రాలకు వెళ్లి బతకాల్సిందే. మహిళలను,ఈ రాష్ట్రాన్ని మీ ఓటే కాపాడుతుంది. రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అందరికీ ముందుగానే మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

# పార్టీకి కార్యకర్తలే ప్రాణం..



- అన్ని విధాలా అండగా ఉంటాం
- ఇబ్బందుల్లో తోడుంటాం
- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- అనంతపురం జిల్లాలో 'నిజం గెలవాలి'
- ఐదు కుటుంబాలకు పరామర్శ
- రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత

అనంతపురం(చైతన్యరథం): టీడీపీకి ప్రాణంలాంటి కార్యకర్తలకు,వారి కుటుంబాలకు కష్టంవస్తే ఆదుకోవటానికి ఎంత దూరమైనా వెళతామని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. కార్య కర్తలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవటం తమ కర్తవ్యం అన్నారు. వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగం గా బుధవారం ఆమె అనంతపురం జిల్లాలో పర్యటించా రు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపానికి గురై మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పి, ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు.

అనంతపురం జిల్లాలో ఐదుగురు కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరా మర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

తొలుత అనంతపురం నియోజకవర్గం, అనంతపురం టౌన్ 28వ డివిజన్‌లో గత ఏడాది అక్టోబర్ 16న గుండెపోటుతో మృతిచెందిన దేరంగుల వెంకటమ్మ (70) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గం, కళ్యాణ దుర్గం రూరల్ మండలం, ఎం.కొండాపురం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 15న గుండెపోటుతో మృతిచెం దిన దొడ్డి నారాయణప్ప(65) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. తరువాత కళ్యాణదుర్గం అదే మండ లం, ముద్దినాయనపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెం బర్ 11న మృతిచెందిన తలారి శ్రీరాములు(65) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అనంతరం ఆ మండలంలోనే ఎం.కొత్తూరు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 9న మృతి చెందిన పోతురాజుల పోతన్న (63) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చివ రగా రాయదుర్గం నియోజకవర్గం, కనేకల్ మండలం, గోపాలాపురం గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 11న మృతి చెందిన తలారి వన్నూరప్ప (50) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.









# నేటి నుంచి లోకేష్ మలివిడత శంఖారావం

## హిందూపురం నుంచి శ్రీకారం

## కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయడమే లక్ష్యం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడం, పార్టీ కేడర్‌ను ఎన్నికలకు సంసిద్ధం చేయడమే లక్ష్యంగా టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన శంఖారావం మలివిడత యాత్ర ఈసారి రాయలసీమలో చేపట్టనున్నారు. ఈనెల 7వ తేదీన (గురువారం) హిందూపురం నుంచి యువనేత నారా లోకేష్ మలిదఫా యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రాబోయే ఎన్నికలను ఏవిధంగా ఎదుర్కోవాలన్న అంశంపై కేడర్‌కు యువనేత దిశా నిర్దేశం చేస్తారు. ఈ సందర్భంగా మన టీడీపీ, బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలతో భేటీ అయి వారికి ప్రశంసాపత్రాలను అందజేస్తారు. తొలివిడతలో ఉత్తరాంధ్రలోని 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. టీడీపీ-జనసేన కార్యకర్తలతోపాటు పెద్ద ఎత్తున ప్రజలు శంఖారావం సభల వద్దకు చేరుకొని సైకోపాలనలో తాము పడుతున్న ఇబ్బందులను యువనేతకు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో శంఖారావం మలివిడత యాత్రను తన మామ, ఆంధ్రుల అభిమాన కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నుంచి ప్రారంభించనున్నారు. తొలిరోజు 7వతేదీ ఉదయం హిందూపురం, మధ్యాహ్నం మడకశిర,సాయంత్రం పెనుకొండ నియోజకవర్గాల్లో నిర్వహించే శంఖారావం సభల్లో యువనేత లోకేష్ పాల్గొంటారు. 8వ తేదీన ఉదయం పుట్టపర్తి, మధ్యాహ్నం కదిరి సభలకు లోకేష్ హాజరవుతారు. శివరాత్రి నేపథ్యంలో 9వతేదీన యాత్రకు తాత్కాలిక విరామం ఉంటుంది. తిరిగి ఈనెల 10వ తేదీనుంచి శంఖారావం యాత్ర యథావిధిగా కొనసాగనుంది.

**యువగళం స్ఫూర్తితోనే శంఖారావం**

జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలనలో బాధితులుగా మారిన ప్రజలకు సాంత్వన చేకూర్చి ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అధికారపార్టీకి కంటిమీద కునుకులేకుండా చేసింది. 226రోజులపాటు 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 3132 కి.మీ.లు సాగిన పాదయాత్రలో లక్షలాది మంది ప్రజలు నేరుగా పాల్గొని తమ కష్టాలు చెప్పుకున్నారు. యువగళానికి ప్రజలనుంచి లభించిన అనూహ్య స్పందనను తట్టుకోలేక ఏవిధంగానైనా అడ్డుకోవాలనే దుర్బుద్ధితో జగన్ ప్రభుత్వం కుట్రపన్నింది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడును తప్పుడుకేసుల్లో ఇరికించి జైలులో పెట్టడంతో యువగళానికి 79రోజులపాటు సుదీర్ఘ విరామం ప్రకటించాల్సి వచ్చింది. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ విశాఖ జిల్లా అగనంపూడి వద్ద యువగళాన్ని గత ఏడాది డిసెంబర్ 18వతేదీన అర్థంతరంగా ముగించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలను రాబోయే ఎన్నికలకు సిద్ధంచేయడంతోపాటు బాబు సూపర్-6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువనేత లోకేష్ శంఖారావం యాత్రకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో సూపర్ సక్సెస్ సాధించిన యువగళం స్ఫూర్తితోనే లోకేష్ శంఖారావాన్ని పూరించారు.

# మంగళగిరి వైసీపీలో ఆగని వలసలు

**యువనేత సమక్షంలో టీడీపీలో చేరిన 75 కుటుంబాలు**

**పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లోకేష్**



ఉండవల్లి: మంగళగిరి నియోజకవర్గంలో వరుస వలసలతో వైసీపీ తుడిచిపెట్టుకుపోతోంది. ముఖ్యనేతలతో పాటు ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు కూడా వైసీపీకి ఝలక్ ఇస్తున్నారు. ఉండవల్లి నివాసంలో తాడేపల్లి పట్టణ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కళ్లం గోవిందరెడ్డి ఆధ్వర్యంలో దొంతిరెడ్డి వెంకటరెడ్డి, రావుల శిరీషారెడ్డి, సీపీఐ నాయకులు శ్రీనివాసరెడ్డి, మేకా వెంకటరెడ్డితో పాటు 25రెడ్డి సామాజికవర్గ కుటుంబాలతో పాటు మరో 50 కుటుంబాలు వైసీపీని వీడాయి. వీరందరికీ బుధవారం యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కళ్లం గోవిందరెడ్డిలు వైసీపీలో కీలకమైన వ్యక్తులు. తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో అన్ని సామాజిక వర్గాలలో వీరి ప్రభావం అధికంగా ఉంటుంది. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి నారా లోకేష్‌తోనే సాధ్యమని గ్రహించి టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సీఎం అయితేనే సమస్యలు తీరుతాయని స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో వెలుగులు రావాలంటే ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచించి ఓటు వేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిని రాష్ట్రంలో ఆదర్శంగా నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికలయ్యాక పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తానని చెప్పారు. అభివృద్ధిని కాంక్షించే నేతలంతా తనతో కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పెనుమాకకు చెందిన ముఖ్య నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అలు వెంకటరెడ్డి, మేకా ధర్మారెడ్డి, గుడిబండ శ్రీనివాస్ రెడ్డి, మేకా హనుమారెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తమ్మిశెట్టి జానకిదేవి, అమరా సుబ్బారావు, వల్లభనేని వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు







# నేటి శంఖారావం షెడ్యూల్



**ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపూర్ అసెంబ్లీ నియోజకవర్గం (జీటీఎం లేఅవుట్, లోటస్ పబ్లిక్ స్కూలు దగ్గర)**

**ఉదయం**

10.00 - హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ప్రసంగం.
10.05 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
10-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.32 - హిందూపూర్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఆకుల ఉమేష్ ప్రసంగం.
10.34 - హిందూపూర్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రసంగం.
10.36 - హిందూపూర్ నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 - పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
11.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్-6 కిట్ల అందజేత.
11.28 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
12.00 - యువనేత నారా లోకేష్ మడకశిర నియోజకవర్గానికి చేరిక.
2.30 - మడకశిర నియోజకవర్గంలో భోజన విరామం.

**మడకశిర అసెంబ్లీ నియోజకవర్గం (చీపులేటి గ్రామం, మడకశిర మున్సిపాలిటీ)**

**మధ్యాహ్నం**

2.30 - హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ప్రసంగం.
2.35 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
2-45 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
3.02 - మడకశిర నియోజకవర్గ జనసేన సమన్వయకర్త టి.రంగస్వామి ప్రసంగం.
3.04 - మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎమ్.ఈ సునీల్ కుమార్ ప్రసంగం.
3.06 - మడకశిర నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
3.26 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.54 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్-6 కిట్ల అందజేత.
3.58 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.59 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.55 - యువనేత పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**పెనుకొండ నియోజకవర్గం (తేజో కిరణ్ ఫ్యాక్టరీ, మడకశిర రోడ్, పెనుకొండ)**

**సాయంత్రం**

5.00 - హిందూపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి ప్రసంగం.
5.05 - ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
5-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
5.32 - పెనుకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఈడిగ కుమార్ ప్రసంగం.
5.34 - పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్.సవిత ప్రసంగం.
5.36 - పెనుకొండ నియోజకవర్గ శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.56 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
6.26 - పార్టీ కేడర్‌కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
6.28 - టీడీపీ కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
6.29 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.30 - రోడ్డుమార్గం ద్వారా పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రయాణం
7.15 - పుట్టపర్తి నియోజకవర్గానికి చేరుకుని, అక్కడ బస చేస్తారు.

చైతన్యరథం

# టీడీపీలో చేరిన ఖిద్మత్ టీమ్ వ్యవస్థాపకుడు షేక్ షఫీ

## ఆయనతోపాటు మరో 200 కుటుంబాల చేరిక ◆ సాదరంగా ఆహ్వానించిన యువనేత నారాలోకేష్



ఉండవల్లి: నవులూరుకు చెందిన ఖిద్మత్ టీమ్ అధ్యక్షుడు షేక్ షఫీ టీడీపీలో చేరారు. యువనేత నారా లోకేష్ సమక్షంలో బుధవారం తన అనుచరులు, మద్దతుదారులైన 200 మందితో కలిసి షఫీ పార్టీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గంలో షేక్ షఫీ అందరికి సుపరిచితమే. నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు దగ్గరగా ఉంటున్నారు. ఎన్నో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను, పేద కుటుంబాల వైద్య ఖర్చులకు సహాయ సహకారాలు అందించారు. అలాగే కోవిడ్ సమయంలో అనాథలు, పేదలకు విశేష సేవలందించారు. తమ కమిటీ సభ్యులతో కలిసి నియోజకవర్గంలో అనాథ శవాలకు దహన సంస్కారాలు స్వయంగా నిర్వహించి మానవత్వం చాటుకుంటున్నారు. అందరికీ ఆత్మబంధువు అయ్యారు. ఎవరైనా అనాథలు ఇబ్బందుల్లో ఉంటే షఫీ ఒక్క ఫోన్ కాల్‌తో వాలిపోతారు. అటువంటి వ్యక్తి నారా లోకేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.నీ సందర్భంగా ఖిద్మత్ అధ్యక్షుడు షేక్ షఫీ మాట్లాడుతూ అధికారంలోకి లేనప్పటికీ నియోజకవర్గంలో నారా లోకేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో లోకేష్ గెలుపునకు తన వంతు కృషి చేస్తానని, నారా లోకేష్‌ను భారీ మెజారిటీ తో గెలిపించి మన మంగళగిరిని ఆదర్శ మంగళగిరిగా చేసుకుందామని షఫీ వ్యాఖ్యానించారు. వీరితో పాటు కంఠంరాజుకొండూరుకు చెందిన 25 దళిత కుటుంబాలు, 25 యాదవ సామాజికవర్గ కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్న వారికి రాబోయే రోజుల్లో తగిన ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేని అనుకూలతలు మంగళగిరికి ఉన్నాయని, నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మిశెట్టి జానకిదేవి, దామర్ల రాజు, తోట పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.









# యువనేత నారా లోకేష్‌కు అపూర్వ స్వాగతం

పుట్టపర్తి(చైతన్యరథం): మలివిడత శంఖారావం యాత్రలో పాల్గొనేందుకు బుధవారం పుట్టపర్తి చేరుకున్న యువనేత నారా లోకేష్‌కు అపూర్వ స్వాగతం లభించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. పుట్టపర్తి నుంచి రోడ్డు మార్గాన యువనేత హిందూపూర్ బయలుదేరారు.గురువారం హిందూపురం నుంచి లోకేష్ మలివిడత శంఖారావం యాత్ర చేపట్టనున్నారు.











# సుగురు ఆంజనేయస్వామి ఆలయంలో నారా లోకేష్ పూజలు

మలివిడత శంఖారావం సభల కోసం శ్రీసత్యసాయి జిల్లా హిందూపూర్ వచ్చిన టీడీపీ యువనేత కారా లోకేష్ బుధవారం పట్టణంలోని సుగురు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. రేపటినుంచి ప్రారంభమయ్యే మలివిడత శంఖారావం విజయవంతం కావాలని నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఆలయంలో యువనేతకు వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయం వద్ద యువనేతకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. హిందూపురం పట్టణ వీధుల్లో టీడీపీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సందడి చేశారు.





# మహర్షి వాల్మీకి విగ్రహానికి లోకేష్ నివాళులు

హిందూపురం వాల్మీకి సర్కిల్‌లోని మహర్షి వాల్మీకి విగ్రహానికి యువనేత లోకేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు వాల్మీకి సామాజిక వర్గీయులు, మహిళలు నీరాజనాలు పట్టారు. హిందూపురం పట్టణ వీధుల్లో లోకేశ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# సర్వీసు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వెంకట్రామిరెడ్డిపై చర్యలు తీసుకోండి

## సీఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ



[illegible]

# బీసీ డిక్లరేషన్‌తో వైసీపీలో వణుకు

- అందుకే కట్టగట్టుకుని మంత్రులు, నేతల విమర్శలు
- నిజంగా బీసీల మేలుకోరితే జగన్ కూడా స్వాగతించాలి
- వైసీపీ బీసీ నాయకులు, మంత్రులకు డిక్లరేషన్‌పై మాట్లాడే అర్హత లేదు
- జనసేన-టీడీపీ బీసీ డిక్లరేషన్‌లోని ప్రతి అంశం అద్భుతమే
- గ్రామగ్రామానికి తీసుకెళ్లి, ప్రతి బీసీకి వాస్తవాలు తెలియచేస్తాం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర స్పష్టీకరణ



[illegible]

**బీసీ డిక్లరేషన్‌పై తప్పుడు మాటలు**

[illegible]

**బీసీలపై జగన్ మారణహోమం**

[illegible]

**ఆత్మశుద్ధి ఉంటే స్వాగతించాలి**

[illegible]

**జీర్ణించుకోలేకపోతున్నారు**

[illegible]

**బీసీల ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా..**

[illegible]

**గ్రామగ్రామానికి తీసుకెళతాం**

[illegible]

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# పిట్టలదొర మాటలు!

[illegible]

# పంచాయతీలకు ఉరి!?

## ఇదేనా జగనన్న గ్రామ స్వరాజ్యం?

[illegible]

-మన్నవ సుబ్బారావు

'బాపూజీ గ్రామ స్వరాజ్యం -జగనన్న ప్రభుత్వ లక్ష్యం' అన్నది జగన్ సర్కారు నినాదం. ఆ నినాదం ప్రకటనలకు పరిమితమైంది తప్ప.. పల్లెలకు చేరలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థను మంటపెట్టి, గ్రామీణాంధ్ర జీవకళను ధ్వంసం చేసింది వైసీపీ సర్కారు. గ్రామాల రూపురేఖలు మార్చామని వెలువడ్డ ప్రకటనలు.. క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్ల నేపథ్యంలో నోచుకోని పల్లెలు పొంతన కుదరని దృశ్యాలే రాష్ట్రంలో గోచరిస్తున్నాయి. కునారిల్లిన వ్యవస్థలో పంచాయతీలు బోల్లుమంటున్నాయి.



## మాటకు మాట



సీఎం జగన్‌ను ఫాలో అవ్వటం తప్ప ప్రతిపక్షాలకు మరో దారి లేదు: రాజని వనిత



[illegible]

## టీడీపీతోనే బీసీ సాధికారత సాధ్యం

**బీసీలకు దోహదం చేసేలా టీడీపీ డిక్లరేషన్: కోవెలమూడి రవీంద్ర**



## దయేరియా మృతులకు రూ.10 లక్షల పరిహారం ప్రకటించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మొహమ్మద్ నసీర్**



## అభివృద్ధి కావాలంటే టీడీపీ రావాలి

**ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరిటాల జ్ఞాన**



# ఏపీలో అగమ్యగోచరంగా యువత భవిష్యత్తు

**జగన్ చేతగాని పాలనతో పెరిగిన నిరుద్యోగిత రేటు - టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న అదితి గజపతి**





**అదితి గజపతి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు**

# రాష్ట్రంలో గిరిజనుల ఓటు హక్కుని కాపాడండి

- పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట భద్రత కల్పించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ ఎస్టీ సెల్ నేత ధారు నాయక్ వినతి



# బడుగులకు అండగా బీసీ డిక్లరేషన్

**బీసీలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : ఎం.ఎస్ బేగ్**





## రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకుంటున్న వైసీపీ

**టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : బి.వి జయనాగేశ్వరరెడ్డి**

# మోసాలు, దోపిడీలు ఎవరు చేశారో.. ఎన్నికల్లో ప్రజలు తేలుస్తారు

**ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు చేసి బుకాయిస్తారా - టీడీపీలోకి రావాలనుకున్నవారు ధైర్యంగా రండి: పరిటాల సునీత పిలుపు**



[illegible]

## వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడాలి


**- నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు**



[illegible]

## బీసీ డిక్లరేషన్ సామాజిక న్యాయానికి నాంది

**- బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు**



[illegible]

## తంబళ్లపల్లెలో టీడీపీ ఎన్నికల ప్రచారం

**పాల్గొన్న దాసరిపల్లి జయచంద్ర**



[illegible]

## బీసీలు శాసించే స్థాయికి రావాలన్నదే టీడీపీ - జనసేన సిద్ధాంతం

**తలరాతలు మార్చనున్న బీసీ డిక్లరేషన్ - జీవీ ఆంజనేయులు, చదలవాడ అరవిందబాబు**



[illegible]

**నరసరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు**

[illegible]

## కృష్ణాయపాలెంలో టీడీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన పెమ్మసాని చంద్రశేఖర్



[illegible]

## బీసీల సర్వతోముఖాభివృద్ధి టీడీపీ - జనసేనలతోనే సాధ్యం



**మండపేట జయహో బీసీ కార్యక్రమంలో వేగుళ్ళ**

[illegible]

# సూపర్ ట్యూస్‌డే ప్రైమరీల పోటీలో ట్రంప్, బైడెన్ హవా




వాషింగ్టన్: అమెరికాలో రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, జో బైడెన్ మధ్య పోరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. [illegible]

# అమెరికా నౌకలపై హౌతీల దాడి



[illegible]

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం లేదు: మిచెల్



[illegible]

# 200 సార్లకుపైగా కోవిడ్ టీకా తీసుకున్నాడు..

[illegible]

# అధ్యక్ష ఎన్నికల బరి నుండి తప్పుకున్న నిక్కీ హేలీ



[illegible]

# జెలెన్‌స్కీని అమెరికా రక్షిస్తుంది

### ప్లాన్ వివరించిన మాజీ అధికారి




[illegible]

# సైబర్ దాడితో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సర్వర్లు డౌన్




[illegible]


చంద్రబాబు తొలిచిన
ఈ వెలిగొండ టన్నెల్..
మా బాబు & నేను
చేశానని చెబితే,
జనం నమ్ముతారా?